GHMC
hmda
Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions


H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శనివారం 14-11-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

ఆమనగల్లులో ప్రీ-ప్రైమరీ టీచర్ నియామకాలలో మెరిట్‌కు మంగళం..?



- నాలుగో ర్యాంక్ అభ్యర్థికి పోస్టు.. మెరిట్ అభ్యర్థికి మంగళం..?
- మండల విద్యాధికారికి తెలియకుండానే నియామకాలా..?
- అధికారుల సమాధానాలపై గ్రామస్థుల సండేపోలు..!


OF PRE PRIMARY INSTRUCTOR - 2026-27

No. of Applications received	No. of Found Eligible	School wise Sl.No	Name of the Candidates Applied	Maximum Marks	Marks Secured	% Of Marks
8	7	1	VAJJA YADAMMA	1000	760	76.00
		2	KAAMSANI MUNNI	1000	600	60.00
		3	NAGARA MANJULA	1000	509	53.00
		4	RANI CHALLABOTLA	1000	509	50.90
		5	ANGOTH KAIKA	1000	495	49.50

MERIT IGNORED?

ప్రభుత్వ ప్రీ-ప్రైమరీ పాఠశాలల్లో ఇన్‌స్ట్రక్టర్ పోస్టుల నియామకాలు వివాదానికి దారితీస్తున్నాయి. మెరిట్ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేయాల్సి ఉండగా, నల్లోండ జిల్లా వేములపల్లి మండలంలోని **ఆమనగల్లు గ్రామంలో** మెరిట్‌లో ముందున్న అభ్యర్థినీ కాదని, నాలుగో స్థానంలో ఉన్న అభ్యర్థికి పోస్టు కేటాయించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంపై గ్రామస్థులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

క్రైమ్ మిర్రర్, వేములపల్లి

2



మాది పేదల పక్షపాత ప్రభుత్వం

- అందుకే రాష్ట్రవ్యాప్తంగా 8 లక్షల ఇందిరమ్మ ఇళ్లిచ్చాం
- కొత్తగా చేయుత పింఛన్లు మంజూరు చేసిన లబ్ధిదారులకు ఈనెల 19 నుంచే ఆర్థిక తోడ్పాటు
- కేంద్రంలో రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే మా లక్ష్యం
- రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- కూసుమంచి మండలంలో 1,071 మందికి, ఖమ్మం రూరల్ మండలంలో 851 మందికి నూతన పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ

8

ఆటో డ్రైవర్ అఘాయిత్యం..

మహిళపై లైంగిక దాడికి యత్నం!



- మేడ్చల్‌కు తీసుకెళ్తానని నమ్మించి ఆటోలో ఛత్తీస్‌గఢ్ ప్రదేశానికి తీసుకెళ్లి లైంగిక దాడికి యత్నం!
- చాకచక్యంగా ప్రతిఘటించి తప్పించుకున్న బాధితురాలు
- ఆటో పాటు నిందితుడిని అరెస్ట్ చేసిన అమీన్‌పూర్ పోలీసులు

పత్రిక ప్రకటన విడుదల చేసిన అమీన్‌పూర్ సీఐ మందాడి ప్రవీణ్ రెడ్డి

6

ఆమనగల్లులో ప్రీ-ప్రైమరీ టీచర్ నియామకాల్లో మెరిట్‌కు మంగళం..?

వేములపల్లి మండల పరిధిలోని అమనగల్లు, రావులపెంట, సల్కునూర్, ఇటిక్యాల గ్రామాల్లో ప్రీ-ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్ పోస్టులకు ఒక్కో పాఠశాలలో ఒక్కో పోస్టు చొప్పున నియామకాలు చేపట్టారు. ఈ పోస్టులకు ఇంటర్మీడియట్ విద్యార్హతతో పాటు మెరిట్ మార్కుల ఆధారంగా ఎంపిక చేయాల్సి ఉందని సమాచారం. ఈ నాలుగు గ్రామాల్లో మొత్తం 37 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. అమనగల్లు నుంచి 11 మంది, రావులపెంట నుంచి 9 మంది, సల్కునూర్ నుంచి 10 మంది, ఇటిక్యాల నుంచి 7 మంది దరఖాస్తు చేసుకున్నారు.

అమనగల్లులోనే అసలు వివాదం!

అమనగల్లు గ్రామానికి చెందిన ఉతేర్ల శ్రేయ మెరిట్‌లో ముందున్నప్పటికీ, ఆమెకు కాకుండా నాలుగో స్థానంలో ఉన్న మెరుగు సంతోషకు ఇన్‌స్ట్రక్టర్ పోస్టు కేటాయించినట్లు స్థానికంగా ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. మిగిలిన మూడు గ్రామాల్లో మెరిట్‌లో ముందున్న అభ్యర్థులకే పోస్టులు కేటాయించినట్లు సమాచారం. అయితే అమనగల్లు గ్రామంలో మాత్రం ఎంపిక విధానం భిన్నంగా ఉండటానికి కారణాలేమిటని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. మెరిట్ ఆధారంగా నియామకాలు చేపట్టామని చెబుతున్నప్పుడు, మెరిట్‌లో వెనుకబడిన అభ్యర్థికి పోస్టు ఎలా కేటాయించారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఎంపికలో ఏవైనా ప్రత్యేక రాజకీయ నాయకుల ప్రమేయం వల్ల అధికారులు నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా కేటాయించారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి..

మండల విద్యాధికారి వివరణతో మరిన్ని ప్రశ్నలు!

ఈ వ్యవహారంపై మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్‌ను వివరణ కోరగా, తనకు ఈ నియామకాలతో ఎలాంటి సంబంధం లేదని, తన బాధ్యత కేవలం దరఖాస్తులను జిల్లా విద్యాశాఖ అధికారి (ఇజుూ) కార్యాలయానికి పంపించడం మాత్రమేనని వెల్లడించారు. అభ్యర్థుల ఎంపిక జిల్లా స్థాయిలో జరిగిందని, పోస్టులు పైస్థాయి అధికారులు నియమించి పంపించారని, ఎంపిక ఎలా జరిగిందో తనకు తెలియదని వెల్లడించారు. మండల విద్యాధికారికే ఎంపిక ప్రక్రియపై పూర్తి సమాచారం లేకపోవడం పలు సందేహాలకు తావిస్తోంది. స్థానికంగా నియామకాలు జరిగినప్పటికీ, ఎంపికకు సంబంధించిన మెరిట్ జాబితా, మార్కుల వివరాలు, తుది ఎంపిక ఉత్తర్వులను బహిర్గతం చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

ఆయా పోస్టుల్లోనూ ఇంకా ఖాళీలు!

మండలంలోని నాలుగు గ్రామాల్లో ఇన్‌స్ట్రక్టర్ పోస్టులను భర్తీ చేయగా, నాలుగు ఆయా పోస్టులకు గాను ఇప్పటివరకు రెండు పోస్టులు మాత్రమే భర్తీ చేసినట్లు మండల విద్యాధికారి వెల్లడించారు. అమనగల్లు, సల్కునూర్ గ్రామాల్లో ఆయా పోస్టులు ఇంకా ఖాళీగానే ఉన్నట్లు తెలిపారు.

మెరిట్ జాబితా బహిర్గతం చేస్తారా?

అమనగల్లు గ్రామంలో ఇన్‌స్ట్రక్టర్ పోస్టు ఎంపికపై వస్తున్న ఆరోపణలకు జిల్లా విద్యాశాఖ అధికారులు స్పష్టమైన సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఉంది. అభ్యర్థుల ఇంటర్మీడియట్ మార్కులు, మెరిట్ ర్యాంకులు, ఎంపికకు అనుసరించిన నిబంధనలు, తుది ఎంపిక జాబితాను బహిర్గతం చేస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయి. మెరిట్‌లో ముందున్న అభ్యర్థికి ఎందుకు పోస్టు దక్కలేదో అధికారులు వివరణ ఇవ్వాలని గ్రామస్థులు కోరుతున్నారు.

OF PRE PRIMARY INSTRUCTOR - 2026-27

No. of Applications received	No. of Found Eligible	School wise Sl.No	Name of the Candidates Applied	Maximum Marks	Marks Secured	% Of Marks	Local/ Non Local
8	7	1	VAJJA YADAMMA	1000	760	76.00	
		2	KAAMSANI MUNNI	1000	600	60.00	
		3	NAGARA MANJULA	1000	530	53.00	
		4	RANI CHALLABOTLA	1000	509	50.90	
		5	ANGOTH KAIKA	1000	495	49.50	
		6	MERAVATH SARASWATHI BAI	500	371	74.20	
		7	YEGAM THRISHA	500	328	65.60	
		8	RAINABOINA GEETHA			#DIV/0!	
11	11	1	UTTHERLA SHREYA	1000	952	95.20	
		2	CHITYALA ANUSHA	1000	884	88.40	
		3	YARKACHERLA DEENAMMA	1000	813	81.30	
		4	MERUGU SANTHOSHA	1000	786	78.60	
		5	JAMPALA MAHESWARI	1000	696	69.60	
		6	VALLAMPATLA HARIKA	1000	663	66.30	
		7	CHINTHAKUNTLA GAYATHRI	1000	652	65.20	
		8	BANTU SRILATHA	1000	628	62.80	
		9	ARPULA MOUNIKA	1000	588	58.80	
		10	SANNAILA SHOBHA RANI	1000	581	58.10	
		11	GADDAM SHILPA	1000	468	46.80	
7	7	1	NAKIREKANTI JHANSI LAXMI	1000	670	67.00	
		2	VALPAPURI CHAITHANYA	1000	663	66.30	
		3	PEDAPANGA MOUNIKA	1000	576	57.60	
		4	KANDULA LALITHA	1000	543	54.30	
		5	MALLEBOINA MOUNIKA	1000	541	54.10	
		6	CHIRUMARRY RAMYA	1000	518	51.80	
		7	SAIDULU BOMMAKANTI	1000	479	47.90	
9	9	1	MARRI RANI	1000	741	74.10	

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఉచిత యూనిఫాంల పంపిణీ

బెల్టులు, ఐడీ కార్డులు అందజేత.. విద్యార్థుల్లో ఉత్సాహం

క్రమశిక్షణతో కళాశాలకు హాజరుకావాలి



వనపర్తి నవంబర్ 13 క్రైమ్ మిర్రర్ : ప్రభుత్వ విద్యను ప్రోత్సహిస్తూ విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత యూనిఫాం పంపిణీ కార్యక్రమం పెబ్బేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలోని విద్యార్థినీ విద్యార్థులకు ఉచిత డ్రెస్ మెటీరియల్‌తో పాటు బెల్టులు, ఐడెంటిటీ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులందరూ ప్రతిరోజూ ప్రభుత్వ యూనిఫాం ధరించి, క్రమశిక్షణతో కళాశాలకు క్రమం తప్పకుండా హాజరుకావాలని సూచించారు. యూనిఫాం ధరించడం వల్ల విద్యార్థుల్లో సమానత్వం, ఐక్యత, క్రమశిక్షణా భావం పెంపొందుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు హనుమంత్ రెడ్డి, సి. కృష్ణయ్య, జ్ఞానేశ్వర్ రెడ్డి, నవీన్ కుమార్, రవీందర్, జాకీర్ హుస్సేన్, వెంకటలక్ష్మి, శిల్పా, ఈశ్వర్, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను కలిసిన ఏక్తా 86 నూతన కమిటీ

సేవా స్ఫూర్తి, ఐక్యతను అభినందించిన ఎమ్మెల్యే జీఎంఆర్

పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి నవెంబర్ 13: ఏక్తా 86 నూతన కార్యవర్గ సభ్యులు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి నూతన కార్యవర్గ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఏక్తా 86 సంస్థ ఐక్యతను, సేవా స్ఫూర్తిని అభినందించారు. సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. అనంతరం ఏక్తా 86 నూతన కార్యవర్గ వివరాలను వెల్లడించారు. గౌరవ అధ్యక్షులుగా ఎం. లక్ష్మణాచారి, అధ్యక్షులుగా ఎం. శ్యామ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కర్ర లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా పి. గోపాల్, కోశాధికారిగా సి.హెచ్. వీరప్ప, ఉపాధ్యక్షులుగా సి.హెచ్. ప్రభాకర్ గుప్త, మోకిలా కృష్ణ, సంయుక్త కార్యదర్శిగా ఆర్. విజయ్ కుమార్, కార్యనిర్వాహక కార్యదర్శిగా ఎస్. కుమార్ బాధ్యతలు నిర్వహించనున్నారు. సలహాదారులుగా వి. రమేష్, డప్పు యాదయ్య, నీరుడి రఘు, కమిటీ సభ్యులుగా ఎస్. శ్రీనివాస్, కె. శ్రీనివాస్, ఎస్. సత్యనారాయణ, హనుమంతరావు, కర్నే బాలేష్‌తో పాటు ఏక్తా 86 సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఎం. శ్యామ్ మాట్లాడుతూ, మానవ సేవయే మాధవ సేవ అనే నినాదంతో సంస్థను మరింత ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ఐక్యతతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి తమ వంతు సహకారం అందిస్తామని పేర్కొన్నారు.

విద్యార్థుల ఆరోగ్య భద్రతపై పీఈటీలు, పీడీలకు ప్రత్యేక శిక్షణ

ప్రథమ చికిత్స, సీపీఆర్‌పై వైద్యుల అవగాహన



మంచిర్యాల, నవంబర్ 13 (క్రైమ్ మిర్రర్) : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్యం, భద్రతకు సంబంధించి పీఈటీలు, పీడీలకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మంచిర్యాల బాలుర పాఠశాలలోని కుందన్ సమావేశ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ, అత్యవసర వైద్య సేవలపై అవగాహన కల్పించారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ శిక్షణలో ఆటల సమయంలో విద్యార్థులకు గాయాలైతే అందించాల్సిన ప్రథమ చికిత్స, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వైద్యులు వివరించారు. పొగాకు ఉత్పత్తులు, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, విద్యార్థుల్లో మానసిక సమస్యలను ముందుగానే గుర్తించి తగిన మార్గనిర్దేశం చేయడంపై సూచనలు చేశారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలు కాపాడే సీపీఆర్ విధానాన్ని వైద్యులు ప్రత్యక్షంగా ప్రదర్శించి శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ రాజేష్ యాదవ్, డాక్టర్ వంశీకృష్ణ, మానసిక వైద్యులు డాక్టర్ సునీల్, కోర్సు సమన్వయకర్త విజయలక్ష్మి, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, అల్లాడి శ్రీనివాస్, కాకిరాల వెంకటేశ్వర్లు, లక్ష్మణస్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సుమారు 50 మంది సిబ్బంది పాల్గొన్నారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను పాఠశాలల్లో విద్యార్థులకు వివరించడంతోపాటు, ప్రతి పాఠశాలలో ప్రథమ చికిత్సకు అవసరమైన మందులను అందుబాటులో ఉంచుతామని నిర్వాహకులు తెలిపారు.



నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి: కడ్తాల్ మండలం మైసిగండి గ్రామంలో శుక్రవారం కేతావత్ ప్రవీణ్ నాయక్, మౌనిక దంపతుల నూతన గృహప్రవేశ వేడుక ఘనంగా జరిగింది. ఈ వేడుకకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన గృహంలో వారి జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో కొనసాగాలని ఆకాంక్షించారు..ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్ ప్రేమ జోహార్ లాల్, ఉపసర్పంచ్ హీరాసింగ్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ, తులసీరామ్, సీతారాం, అమర్ సింగ్, రాము, జగన్, శ్రీనుతో పాటు కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొని దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో వేగం పెంచాలి

పనుల పురోగతిపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలి: కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్



క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (నాగర్‌కర్నూల్): జిల్లాలో అన్ని శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి పనులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ లక్ష్యాలను నిర్ణీత గడువులోగా సాధించేలా శాఖల మధ్య సమన్వయంతో పనిచేస్తూ, పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. శుక్రవారం హైదరాబాద్‌లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ పాల్గొన్నారు. వ్యవసాయం, ఉద్యానవనం, విద్య, పశుసంవర్ధక, రోడ్లుభవనాల శాఖల అభివృద్ధి పనులు, ప్రభుత్వ పథకాల అమలుపై సమీక్షించారు. అనంతరం జిల్లా అధికారులతో సమావేశమైన కలెక్టర్ పలు సూచనలు చేశారు..ప్రభుత్వ పాఠశాలల్లో చేపడుతున్న మౌలిక వసతుల పనులను నాణ్యతతో గడువులోగా పూర్తి చేయాలని, ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరుకు ఫేషియల్ రికగ్నిషన్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల పెంపునకు ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా వంటి డిజిటల్ వేదికలను వినియోగించాలని, డిగ్రీ, పాలిటెక్నిక్ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్, ఉపాధి నైపుణ్యాల శిక్షణ అవకాశాలు కల్పించాలని సూచించారు. జాతీయ రహదారుల పనులకు సంబంధించి భూసేకరణ, అటవీ అనుమతులు, విద్యుత్ లైన్ల మార్పిడి, ఇతర మౌలిక సదుపాయాల తరలింపులో ఎదురవుతున్న సమస్యలను సంబంధిత శాఖల సమన్వయంతో త్వరగా పరిష్కరించాలని తెలిపారు. వ్యవసాయం, ఉద్యానవన రంగాల అభివృద్ధిలో భాగంగా జిల్లాలో 2,500 ఎకరాల్లో ఆయిల్‌పామ్, మరో 2,500 ఎకరాల్లో కూరగాయల సాగు.చేపట్టేలా రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. బిందు సేద్యాన్ని ప్రోత్సహిస్తూ ఉద్యాన పంటల సాగు విస్తీర్ణం పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, డీఈఓ రమేష్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారి యశ్వంతరావు, ఉద్యాన శాఖ అధికారి వెంకటేశం, ఆర్డీఓ అర్చన, పశుసంవర్ధక శాఖ అధికారి జ్ఞానశేఖర్, మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డితో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


మహిళా సంఘం భవన నిర్మాణానికి శంకుస్థాపన



క్రైమ్ మిర్రర్,సంస్థాన్ నారాయణపురం:- యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కొత్తగూడెం గ్రామపంచాయతీ లో శుక్రవారం రోజు మహిళా సంఘ భవన నిర్మాణానికి, పాఠశాల పహారీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగింది. వివిజి రాంజీ, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మహిళా సంఘ భవన నిర్మాణానికి 10 లక్షలు, పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి ఆరు లక్షల రూపాయల నిధులు విడుదల అయినాయి. మహిళా సంఘం భవన నిర్మాణం, పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి, సహకరించినటువంటి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి గ్రామపంచాయతీ పాలకవర్గం, కొత్తగూడెం గ్రామ ప్రజలు,ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం గ్రామ సర్పంచ్ చెరుకుపల్లి బీరయ్య, ఉప సర్పంచ్ రాచకొండ సాలమ్మ, పంచాయతీ కార్యదర్శి గంగారం, వార్డు మెంబర్లు, నీళ్ల అరుణ, సురకంటి జనార్దన్ రెడ్డి, వివో పాక సత్తమ్మ, వట్టిపల్లి రాములమ్మ, రొమ్ముల జంగమ్మ, చెరుకుపల్లి రవణమ్మ, కొమ్ము మల్లేష్, గుదే మల్లేష్,చెరుకుపల్లి ముత్యాలు, అంతటి రాములు,గ్రామ ప్రజలు,గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

15వ తేదీన నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న బహిరంగ సభకు రైతులు, వ్యవసాయ కార్మికులు వేలాదిగా తరలి రండి

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండమడుగు నర్సింహ్మ



క్రైమ్ మిర్రర్,యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:- అఖిల భారత రైతు సంఘం జాతీయ మహాసభల సందర్భంగా 15వ తేదీన నల్లగొండలో పట్టణంలో నిర్వహిస్తూ బహిరంగ సభకు రైతాంగం, వ్యవసాయ కార్మికులు, కూలీలు వేలాదిగా తరలి రావాలి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. శుక్రవారం పోచంపల్లి మండల పరిధిలోని పిల్లాయిపల్లి గ్రామంలో రైతు సంఘం జాతీయ మహాసభల సందర్భంగా నిర్వహిస్తున్న బహిరంగ సభను జయప్రదం చేయాలని వాల్ పోస్టర్స్ ను విడుదల చేయాలడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాల వల్ల నేడు వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర లభించక, దళారుల దోపిడీకి గురై రైతులు అప్పుల ఊబిలో చిక్కుకుంటున్నారని అన్నారు. ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు, డీజిల్ ధరలు విపరీతంగా పెరగడంతో సాగు ఖర్చులు తడిసి మోపెడవుతున్నాయని తెలిపారు. ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గించడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కార్మికులకు పని దొరకక వలస వెళ్లే పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. అకాల వర్షాలు, ప్రకృతి వైపరీత్యాలతో రైతులు పెద్ద ఎత్తున నష్టపోయారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా రైతాంగ సమస్యలపై సమర శంఖం పూరించడానికి, ఎరువులు, విత్తనాలపై సబ్సిడీలను పునరుద్ధరించాలని, నాణ్యమైన విత్తనాలను ప్రభుత్వమే సరఫరా చేయాలని, పాలకుల నిర్లక్ష్య వైఖరిని ఎండగట్టడానికి రైతుల హక్కులను సాధించుకోవడానికి 15న నల్లగొండలో జరిగే బహిరంగ సభ వేదిక కానుందని కొండమడుగు నర్సింహ పేర్కొన్నారు. ఈ బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా మాజీ పార్లమెంటు సభ్యురాలు, పోరాట యోధురాలు కామ్రేడ్ బృందా కారత్, ఏఐకెఎస్ జాతీయ అధ్యక్షులు అశోక్ దావలే, జాతీయ ప్రధాన కార్యదర్శి విజూ కృష్ణ, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పోతినేని సుదర్శన్ రావు, తీగల సాగరు తో పాటు అనేకమంది రైతాంగ సమస్యలపై ఉద్యమించిన ఉద్యమ నేతలు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. ఈ బహిరంగ సభకు జిల్లాలోని ప్రతి గ్రామం నుండి రైతులు, వ్యవసాయ కార్మికులు స్వచ్ఛందంగా తరలివచ్చి ఈ సభను జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, మండల కార్యదర్శి గూడూరు బుచ్చిరెడ్డి, సిఐటియు మండల నాయకులు పత్తి బిక్షపతి, రైతు సంఘం నాయకులు ప్రజలు కాగు నరసింహ, పగిళ్ల మల్లారెడ్డి, యాదిరెడ్డి, సుదర్శన్, బాలయ్య, యాదయ్య,

విద్యార్థులే ఉపాధ్యాయులై.. పాఠాలు బోధించిన వైనం

- సూరారం ఎంపీపీఎస్ ఎస్టీ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు
- బోధనా నైపుణ్యాలు ప్రదర్శించిన చిన్నారులు
- ఉపాధ్యాయుల పాత్రలో ఒదిగిపోయిన విద్యార్థులు
- ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతుల ప్రదానం



క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి: విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, బాధ్యతాయుతమైన ఆలోచనా విధానాన్ని పెంపొందించడమే లక్ష్యంగా మహాదేవపూర్ మండలంలోని సూరారం గ్రామ ఎంపీపీఎస్ ఎస్టీ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తరగతి గదుల్లో పాఠాలు బోధిస్తూ తమలోని ప్రతిభను చాటుకున్నారు. సాధారణంగా ఉపాధ్యాయుల వద్ద పాఠాలు నేర్చుకునే విద్యార్థులు, ఈ ప్రత్యేక రోజున ఉపాధ్యాయుల స్థానంలో నిలబడి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించడం విశేషంగా నిలిచింది. ఉపాధ్యాయుల బాధ్యతలను స్వయంగా నిర్వహిస్తూ తరగతి గదుల్లో క్రమశిక్షణ పాటించడం, పాఠాలను వివరించడం వంటి అంశాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. దీంతో పాఠశాలలో సందడి వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులుగా వ్యవహరించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీయడంతో పాటు, భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు ప్రేరణనిస్తాయని ఉపాధ్యాయుడు హరీష్ పేర్కొన్నారు. విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా వివిధ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని తమలోని సృజనాత్మకతను, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కవిత, ఉపాధ్యాయుడు హరీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. విద్యార్థులను ఉపాధ్యాయులుగా తీర్చిదిద్దిన వారి సామర్థ్యాలను ప్రోత్సహించడం పట్ల పలువురు అభినందనలు వ్యక్తం చేశారు.

గుండాల శివారులో ఆర్టీసీ బస్సు ప్రమాదం

లారీని ఢీకొన్న బస్సు.. ముగ్గురికి స్వల్ప గాయాలు



క్రైమ్ మిర్రర్, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:- మండల కేంద్రం సమీపంలోని గోశాల వద్ద శుక్రవారం ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురైంది. జనగామ నుంచి మోత్కూరుకు సుమారు 20 మంది ప్రయాణికులతో వెళ్తున్న బస్సు ఎదురుగా వస్తున్న లారీని ఢీకొట్టింది. ఈ ఘటనలో ముగ్గురు ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ప్రమాద సమయంలో బస్సులో సుమారు 20 మంది ప్రయాణికులు ఉన్నారు. ప్రాణనష్టం జరగకపోవడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాద వివరాలను సేకరించారు. ప్రమాదానికి గల కారణాలపై విచారణ చేపట్టారు.

వాంకుడోతు మోత్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

క్రైమ్ మిర్రర్,సంస్థాన్ నారాయణపురం:- యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్, గిరిజన నాయకులు కీర్తిశేషులు వాంకుడోతు మోత్య అకాల మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని పలువురు కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. వాంకుడోతు మోత్య భౌతికకాయంపై కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి, పూలమాలలు వేసి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీకి చేసిన సేవలను, ప్రజల కోసం చేసిన కృషిని గుర్తుచేసుకున్నారు. ఆయన మరణం పార్టీకి, గిరిజన సమాజానికి తీరని లోటని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్, జిల్లా నాయకులు మందుగుల బాలకృష్ణ, ఏపూరి సతీష్, సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ వంగూరి సత్తయ్య యాదవ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ డైరెక్టర్ మేఘావత్ రెడ్యా నాయక్, జనగాం సర్పంచ్ లోడే రఘు, గంగమూల తండా సర్పంచ్ లచ్చు నాయక్, రాధానగర్ తండా సర్పంచ్ కారంతోతు లక్ష్మిశ్రీ, రామ్ నాయక్, చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మేఘావత్ బిచ్చా నాయక్, పరసనబోయిన నర్సింహ, బద్రగొని నరసింహ బొడ్డు మల్లేష్ బద్దుల యాదగిరి, మండల కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ కాలేకు, గడ్డం యాదయ్య, గడ్డం లచ్చయ్య తదితరులు పాల్గొని నివాళులర్పించారు.



డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపుతాం





- రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- ఆరోగ్య సమాజ నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత
- తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచన
- "నషా విముక్త్ భారత్" లో భాగంగా పాఠశాల విద్యార్థులకు చేపట్టిన
- క్విజ్ పోటీల కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి

ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో: మాదకద్రవ్యాల మహమ్మారిని రాష్ట్రం నుండి పూర్తిగా తరిమికొట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోందని, ఇందులో సమాజంలోని ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార మరియు పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో నషా విముక్త్ భారత్ కింద పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన డ్రగ్స్ నిరోధ అవగాహన కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన క్విజ్ పోటీలలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం డ్రగ్స్ నియంత్రణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఐపీఎస్ అధికారుల పర్యవేక్షణలో సుమారు 600 మంది సభ్యులతో ఈగల్ టీమ్ ను ఏర్పాటు చేసినట్లు, ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 8 వేల కేసులు నమోదు చేసి, 19 వేల మందికి పైగా నిందితులను అరెస్టు చేసి కఠిన సెక్షన్లు నమోదు చేశారన్నారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు సంబంధించి ఎవరు ఫోన్లు చేసి సిఫార్సులు చేసినా ఉపేక్షించేది లేదని, తన సొంత మనుషులైనా సరే చట్టప్రకారం జైలుకు పంపాలని పోలీసు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చానని మంత్రి తెలిపారు. కేవలం వినియోగదారులపైనే కాకుండా, డ్రగ్స్ సరఫరా మూలాలను గుర్తించి వాటిని పూర్తిగా నిర్మూలించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గత పాలనలో డ్రగ్స్ నియంత్రణపై చిత్తశుద్ధి కొరవడిందని, మాజీ మంత్రుల ఫామ్‌హౌస్‌లలో సైతం డ్రగ్స్ పట్టుబడటం దురదృష్టకరమని అన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్ ఉన్నాయన్న భయంతోనే నాటి మంత్రులు తమ పిల్లలను విదేశాల్లో చదివించుకున్నారని విమర్శించారు. కేవలం పోలీసు, ఎక్సైజ్ శాఖల వల్లే డ్రగ్స్ నియంత్రణ పూర్తిస్థాయిలో సాధ్యం కాదని, ఇందులో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. చిన్నతనంలోనే పిల్లల ప్రవర్తనను గమనించి, చెడు అలవాట్ల వైపు వెళ్లకుండా వారిని కట్టడి చేయాలని తల్లిదండ్రులకు సూచించారు. అలాగే ఉపాధ్యాయులు పాఠాలతో పాటు విద్యార్థుల నడవడికపై కూడా కన్నేసి ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఎక్సైజ్ అండ్ ప్రోహిబిషన్ అదనపు కమిషనర్ కిషన్, డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి, జిల్లా సూపరింటెండెంట్ డి. జానయ్య, ఏదులాపురం మున్సిపాలిటీ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, వైస్ ఛైర్మన్ తమ్మినేని నవీన్, మునిసిపల్ కమిషనర్ శ్రీనివాస రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



కామన్ స్కూల్ విద్యా విధానంతోనే సామాజిక మార్పు

విజయ్ టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి

కామన్ స్కూల్ విద్యా విధానంలోనే సామాజిక సమానత్వం వస్తుందని టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి విజయ్ అన్నారు. శుక్రవారం ఖమ్మం పట్టణం రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో ఖమ్మం డివిజన్ నిర్మాణ జనరల్ బాడీ సమావేశం స్టాలిన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా టిపిటిఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి విజయ్ మాట్లాడుతూ అసమానతలు లేని సమ సమాజం నిర్మాణం కావాలంటే అసమానతలు లేని ఉచిత విద్యా విధానం అమలు చేయాలని ఆయన అన్నారు. నేడు పాలకులే దేశంలో, రాష్ట్రంలో ప్రభుత్వ విద్యను నిర్లక్ష్యం చేస్తూ ప్రైవేటీకరణ, గ్లోబలైజేషన్ వైపు విద్యను మళ్లిస్తున్నారని దీని మూలంగా విద్యా వ్యాపారం పెరిగి ప్రభుత్వ విద్య కనుమరుగవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పిఓడబ్ల్యూ రాష్ట్ర కోశాధికారి ఝాన్సీ, పి డి యస్ యూ ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శి తిమ్మిడి.రఘుబాబు తిప్పారపు.లక్ష్మణ్ మాట్లాడుతూ శాస్త్రీయ విద్యా సాధన కోసం అమరులైన జార్జిరెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, కోలా శంకర్, దస్సా చేరారు, రంగవల్లి, స్నేహలత లు విలువైన ప్రాణాలను పణంగా పెట్టి పేద విద్యార్థుల కోసం రక్త తర్పణ చేశారని వారి స్ఫూర్తితో విద్యార్థి ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. జనరల్ బాడీ సమావేశంలలో ఖమ్మం డివిజన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన డివిజన్ కమిటీ ఎన్నిక అధ్యక్షులు కార్తీక్ రెడ్డి, ఉపాధ్యక్షులు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి పాండవుల సుశాంత్, సహాయ కార్యదర్శి స్టాలిన్, కోశాధికారి మనోజ్ కమిటీ సభ్యులుగా. చిట్టిబాబు, శ్రీనాథ్, సిద్దు, బాలు, చరణ్, అభిలాష్, ప్రవీణ్ , గణేష్ తో పాటు మరో రెండు కో- ఆప్షన్ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచిన మందుల బీరప్ప!

మునుగోడు క్రైమ్ మిర్రర్: మునుగోడు మండలం కొరటికల్ గ్రామానికి చెందిన చక్రం శీను పక్షవాతంతో మంచానికే పరిమితం కావడంతో, వారి కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మందుల బీరప్ప మానవతా దృక్పథంతో ముందుకొచ్చారు.శుక్రవారం రోజు బాధితుని కుటుంబాన్ని పరామర్శించి తనవంతుగా వైద్య ఖర్చుల నిమిత్తం 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఇప్పటికే పేదరికంతో బాధపడుతున్న ఆ కుటుంబంలో భార్య కూడా అనారోగ్యంతో ఉండటం కలచివేసింది.ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్ఫూర్తితో ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం మందుల బీరప్ప సేవాభావం అభినందనీయం అని అన్నారు.



రోడ్డు ప్రమాద బాధితులకు రూ.1.50 లక్షల వరకు ఉచిత వైద్యం



- హెచ్ఎం నుంచి ఉపాధ్యాయుల వరకు విద్యార్థులదే కీలక పాత్ర

- బోధనతో పాటు పాఠశాల నిర్వహణపై అవగాహన

- చిన్నారుల ఉత్సాహానికి ఉపాధ్యాయుల ప్రోత్సాహం

క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి: చదువుతో పాటు సామాజిక బాధ్యతలు, నాయకత్వ లక్షణాలు అలవర్చుకున్నప్పుడే విద్యార్థులు భవిష్యత్తులో సమర్థవంతమైన పౌరులుగా ఎదుగుతారని నిరూపించేలా మహాదేవపూర్ మండలంలోని అంబట్‌పల్లి ఎంపీపీఎస్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వహణ బాధ్యతలను విద్యార్థులే చేపట్టి తమలోని ప్రతిభను ప్రదర్శించారు. రోజువారీ విద్యా కార్యక్రమాలకు భిన్నంగా విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్రల్లోకి మారి తరగతి గదుల్లో పాఠాలు బోధించారు. తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలను వివరించడం, తరగతి నిర్వహణ బాధ్యతలు చేపట్టడం ద్వారా ఉపాధ్యాయ వృత్తిలోని బాధ్యతలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. పాఠశాల హెచ్ఎంగా విద్యార్థి పి. నిహాల్ వ్యవహరించడం ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా హెచ్ఎం చల్ల మొండయ్య మాట్లాడుతూ.. విద్యార్థుల్లో పుస్తక జ్ఞానంతో పాటు ఆచరణాత్మక అవగాహన పెంపొందించడం అవసరమని తెలిపారు. స్వయం పరిపాలన దినోత్సవం ద్వారా విద్యార్థులకు నాయకత్వం వహించడం, నిర్ణయాలు తీసుకోవడం, బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించడం వంటి అంశాలపై అవగాహన కలుగుతుందని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు చిన్నారుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచి, భవిష్యత్తులో వివిధ రంగాల్లో రాణించేందుకు దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థుల ప్రతిభను గుర్తించి బహుమతులు అందజేశారు. విద్యార్థుల ఉత్సాహాన్ని అభినందిస్తూ ఉపాధ్యాయులు వారిని ప్రోత్సహించారు. హెచ్ఎం చల్ల మొండయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆర్. రాంబాబు, ఎన్. సాయికృష్ణ, పి. రాజబాబు, జి. శృతి పాల్గొన్నారు.

పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ప్రజా ప్రభుత్వం.. కల్వకుర్తికి వేలాది కొత్త ఆసరా పింఛన్లు

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యం

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి: పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల్లో మరో కీలక ముందడుగు పడిందని కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన పేదలకు నూతన చేయూత ఆసరా పింఛన్లు మంజూరు చేయడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలో వేలాది కొత్త పింఛన్లు మంజూరు కావడం పేద కుటుంబాలకు ఎంతో ఊరటనిచ్చే విషయమని పేర్కొన్నారు. వృద్ధాప్యంలో కుటుంబంపై ఆధారపడకుండా గౌరవంగా జీవించేందుకు వృద్ధులకు, కుటుంబ పెద్దను కోల్పోయిన వితంతువులకు, జీవనోపాధి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఒంటరి మహిళలకు, దివ్యాంగులకు పింఛన్ ఒక ఆర్థిక ఆధారమని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించాలన్న సంకల్పంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. దేశ మాజీ ప్రధాని దివంగత ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని అర్హులైన కొత్త పింఛన్ లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు జమ చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. పేదల సంక్షేమం, సామాజిక న్యాయం, సమాన అవకాశాల కల్పనకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. పింఛన్ ద్వారా అందే ఆర్థిక సహాయం చిన్న మొత్తంగా కనిపించినప్పటికీ, పేద కుటుంబాల రోజువారీ అవసరాలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఆరు గ్యారంటీల అమలుతో ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ సంక్షేమ పాలనకు ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, రైతు రుణమాఫీ వంటి పథకాల ద్వారా వివిధ వర్గాల ప్రజలకు లబ్ధి



చేకూర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన, రైతుల సంక్షేమం, పేదలకు సొంత ఇంటి కల సాకారం, విద్యా వైద్య రంగాల్లో మెరుగైన సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యతలుగా ఉన్నాయని వివరించారు. అలాగే రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు వైద్య భరోసా, విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు, యువతకు నైపుణ్యాభివృద్ధి మరియు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాల అభివృద్ధికి కూడా ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు. సంక్షేమంతో పాటు అభివృద్ధిని సమాంతరంగా ముందుకు తీసుకెళ్లడమే కాంగ్రెస్ ప్రభుత్వ విధానమని స్పష్టం చేశారు. అర్హత ఉండి ఇప్పటివరకు పింఛన్ పొందని వారు నిరుత్సాహపడకుండా సంబంధిత అధికారులను సంప్రదించి నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్ అందేలా తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పథకాల అమలులో అర్హుల గుర్తింపు పారదర్శకంగా జరగాలని, నిజమైన లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే తన ప్రధాన ధ్యేయమని పేర్కొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, మంత్రివర్గ సభ్యులు, రాష్ట్ర ప్రభుత్వానికి నియోజకవర్గ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

ఢిల్లీ వేదికగా గుండాల వాసికి జాతీయ స్థాయి గుర్తింపు!

కున్వర్ విక్రమ్ సింగ్ చేతుల మీదుగా ఎం.డి. జలీల్‌కు బెస్ట్ సెక్యూరిటీ అవార్డు




క్రైమ్ మిర్రర్, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:-యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రానికి చెందిన ఎం.డి. జలీల్ జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. న్యూఢిల్లీలో నిర్వహించిన ఆల్ ఇండియా పోటీల్లో ఆయన ప్రతిష్ఠాత్మకమైన బెస్ట్ సెక్యూరిటీ అవార్డును అందుకున్నారు. ఈ అవార్డుతో గుండాల ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు లభించింది. హైదరాబాద్‌లో సేఫ్ సైడ్ సెక్యూరిటీ కంపెనీని నిర్వహిస్తున్న ఎం.డి. జలీల్, సెంట్రల్ అసోసియేషన్ ఆఫ్ ప్రైవేట్ సెక్యూరిటీ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని అందుకున్నారు. చైర్మన్ కున్వర్ విక్రమ్ సింగ్ చేతుల మీదుగా ఆయనకు అవార్డు ప్రదానం చేశారు. సెక్యూరిటీ రంగంలో అందించిన సేవలు, కృషికి గుర్తింపుగా ఈ పురస్కారం దక్కడం పట్ల గుండాల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మారుమూల ప్రాంతానికి చెందిన వ్యక్తి జాతీయ స్థాయిలో అవార్డు అందుకోవడం స్థానికంగా ఆనందాన్ని కలిగించింది. ఈ సందర్భంగా మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఎం.డి. ఖలీల్ జలీల్‌ను ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ప్రతిష్ఠాత్మక అవార్డులు అందుకొని, గుండాల మండలానికి మరింత పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. జాతీయ స్థాయిలో గుండాల పేరు మారుమోగేలా చేసిన ఎం.డి. జలీల్‌కు పలువురు అభినందనలు తెలియజేస్తున్నారు.

తవక్కల్ పాఠశాలకు మున్సిపల్ కమిషనర్ నోటీసులు

పన్ను ఎగవేతపై ఏఐఎస్‌బీ ఫిర్యాదుతో స్పందించిన అధికారులు





రామకృష్ణాపూర్, నవంబర్ 13(క్రైమ్ మిర్రర్) : పట్టణంలోని తవక్కల్ పాఠశాల యాజమాన్యం ఆస్తి పన్ను చెల్లింపుల్లో అవకతవకలకు పాల్పడుతోందన్న ఫిర్యాదుపై క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ స్పందించి యాజమాన్యానికి నోటీసులు జారీ చేశారు. పాఠశాల వాస్తవ కొలతలు, నిర్మాణ విస్తీర్ణం ఆధారంగా చెల్లించాల్సిన పన్ను కంటే తక్కువ మొత్తంలో చెల్లిస్తూ మున్సిపాలిటీ ఆదాయానికి గండికొడుతున్నారని ఏఐఎస్‌బీ మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల సన్నీ గౌడ్ ఇటీవల జిల్లా అదనపు కలెక్టర్, క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ జరిపి ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరడంతో కమిషనర్ నోటీసులు ఇచ్చారు. ఈ సందర్భంగా సన్నీ గౌడ్ మాట్లాడుతూ.. నిబంధనల ప్రకారం విద్యాసంస్థలు పన్నులు చెల్లించాలని, అవకతవకలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాధన పరిరక్షణ, విద్యాసంస్థల్లో పారదర్శకత కోసం ఏఐఎస్‌బీ నిరంతరం పోరాడుతుందన్నారు.

ఆటో డ్రైవర్ అఘాయిత్యం.. మహిళపై లైంగిక దాడికి యత్నం!

మేడ్చల్‌కు తీసుకెళ్తానని నమ్మించి ఆటోలో ఏకాంత ప్రదేశానికి తీసుకెళ్లి లైంగిక దాడికి యత్నం!

చాకచక్యంగా ప్రతిఘటించి తప్పించుకున్న బాధితురాలు

ఆటో పాటు నిందితుడిని అరెస్ట్ చేసిన అమీన్‌పూర్ పోలీసులు

పత్రిక ప్రకటన విడుదల చేసిన అమీన్‌పూర్ సిఐ మందాడి ప్రవీణ్ రెడ్డి



అమీన్‌పూర్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి నవంబర్ 13: మేడ్చల్‌కు తీసుకెళ్తానని నమ్మించి మహిళను ఆటోలో ఎక్కించుకుని ఏకాంత ప్రదేశానికి తీసుకెళ్లి లైంగిక దాడికి యత్నించిన ఘటన అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాధితురాలు ధైర్యంగా ప్రతిఘటించి నిందితుడి నుంచి తప్పించుకోగా, ఫిర్యాదు అందుకున్న పోలీసులు వెంటనే దర్యాప్తు చేపట్టి నిందితుడిని అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నవంబర్ 12న సాయంత్రం సుమారు 4 గంటల సమయంలో బాధితురాలు మేడ్చల్ వెళ్లేందుకు పటాన్‌చెరు బస్టాండ్ వద్ద బస్సు కోసం ఎదురుచూస్తోంది. ఈ క్రమంలో అక్కడికి వచ్చిన ఓ ఆటో డ్రైవర్ బస్సు టికెట్ ధరతోనే మేడ్చల్ వద్ద దించుతానని నమ్మించాడు. అతని మాటలు నమ్మిన బాధితురాలు ఆటోలో ప్రయాణించింది. అదే సమయంలో అటువైపు మోటార్ సైకిల్‌పై వెళ్తున్న ఇద్దరు వ్యక్తులను చూసి సహాయం కోరింది. వారిలో ఒకరు నిందితుడిని పట్టుకునేందుకు ప్రయత్నించగా, అతడు ఆటోతో అక్కడి నుంచి పరారయ్యాడు. ఈ క్రమంలో బాధితురాలి మొబైల్ ఫోన్, లగేజ్ బ్యాగ్ ఆటోలోనే ఉండిపోయాయి. ఇద్దరు వ్యక్తులు బాధితురాలిని సురక్షితంగా అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు.

నిందితుడి అరెస్ట్.. ఆటో స్వాధీనం

బాధితురాలి ఫిర్యాదు మేరకు అమీన్‌పూర్ పోలీసులు క్రైమ్ నంబర్ 829/2026గా బీఎన్ఎస్ 2023లోని సెక్షన్లు 127(2), 74, 64(1), 109 ఆర్/డబ్ల్యూ 62 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో నిందితుడిని సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం గండిగూడెం గ్రామానికి చెందిన సంపంగి నర్సింలు (28) గా గుర్తించారు. ఇతడు ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. నవంబర్ 13న తెల్లవారుజామున 12.40 గంటలకు అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిందితుడిని అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. నేరానికి ఉపయోగించిన టీజీ 17 టీ 0215 నంబర్ గల ఆటోరిక్షాను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని సంగారెడ్డి జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎదుట రిమాండ్ నిమిత్తం హాజరుపరిచినట్లు తెలిపారు. ఈ మేరకు సైబరాబాద్ కమిషనరేట్ అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ మందాడి ప్రవీణ్ రెడ్డి పత్రికా ప్రకటన విడుదల చేశారు.

నాగుల చవితి సందర్భంగా మహాశక్తి లలితా పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు...



క్రైమ్ మిర్రర్ శేరిలింగంపల్లి : నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం రోజు కార్తీక మాసం సందర్భంగా గౌతమినగర్‌లోని వేముకుంట లో గల శ్రీశ్రీశ్రీ మహాశక్తి లలితా పోచమ్మ దేవాలయంలో నాగదేవతకు ప్రత్యేక పూజలు, పాలు పోసే కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ ట్రస్టీలు గుర్రపు విజయలక్ష్మి రవీందర్ రావు లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ రఘునందన్ రెడ్డి, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, నరేందర్ బిల్లా తదితరులు పాల్గొని సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి అభిషేకం నిర్వహించి, పుట్టలో పాలు పోసి నాగదేవతకు మొక్కులు చెల్లించుకున్నారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకుడు మహేశ్వరయ్య భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌతమినగర్ కాలనీ అధ్యక్షుడు ప్రసాద్ రావు, ప్రధాన కార్యదర్శి శివప్రసాద్, రామాంజనేయులు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

పౌల్ట్రీ రంగ అభివృద్ధికి వేదికగా 18వ ఇండస్ట్రియల్ షో

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి: హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో ఈ నెల 24 నుంచి 27వ తేదీ వరకు నిర్వహించనున్న 18వ పౌల్ట్రీ ఇండియా ఇండస్ట్రియల్ షోకు హాజరుకావాలని రంజిత్ రెడ్డి, తిరుపతి రెడ్డి, మోహన్ రెడ్డిలను తెలంగాణ రాష్ట్ర పౌల్ట్రీ ఫెడరేషన్ ప్రతినిధులు ఘనంగా ఆహ్వానించారు. తెలంగాణ రాష్ట్ర పౌల్ట్రీ ఫెడరేషన్ అధ్యక్షుడు జూపల్లి భాస్కర్ రావు, సెక్రటరీతో పాటు పౌల్ట్రీ ఇండియా ప్రతినిధులు వారిని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా పౌల్ట్రీ రంగం ఎదుర్కొంటున్న సమస్యలు, రైతులకు కల్పించాల్సిన సౌకర్యాలు, పరిశ్రమ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. దేశంలోనే అతిపెద్ద పౌల్ట్రీ ప్రదర్శనల్లో ఒకటిగా గుర్తింపు పొందిన ఈ షోకు దేశవిదేశాల నుంచి పౌల్ట్రీ రంగ నిపుణులు, ప్రముఖ కంపెనీల ప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారు. ఈ ప్రదర్శనలో పౌల్ట్రీ రైతులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నూతన పద్ధతులు, అధునాతన పరికరాలు, మార్కెట్ అవకాశాలపై అవగాహన కల్పించనున్నారు. పౌల్ట్రీ పరిశ్రమ అభివృద్ధికి, రైతుల ఆర్థిక ప్రగతికి ఈ ప్రదర్శన ఎంతగానో దోహదపడుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రభుత్వ సహకారం అందించాలని ఫెడరేషన్ ప్రతినిధులు కోరారు.





లార్డ్ విద్యావాణి హైస్కూల్‌లో మధుమేహ వ్యాధిపై అవగాహన కార్యక్రమం

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్): ఆర్.ఎన్.డి. నగర్‌లోని లార్డ్స్ విద్యావాణి హైస్కూల్‌లో సమాజంలో మధుమేహ వ్యాధి పట్ల అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా లయన్ మహేందర్ కుమార్ రెడ్డి పాల్గొని మధుమేహ వ్యాధికి గల కారణాలు, లక్షణాలు, నివారణ చర్యలు, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు మరియు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమాన్ని లయన్స్ క్లబ్ ఆఫ్ జిల్లెలగూడ గీతాంజలి స్పాన్సర్ చేశారు. ఈ కార్యక్రమాన్ని లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ సిద్ధాల వీరప్ప, వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించి, ఇలాంటి ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ జిల్లెలగూడ గీతాంజలి చార్టర్ ప్రెసిడెంట్ లయన్ సుధాకర్ రెడ్డి, ప్రెసిడెంట్ హరీష్ రెడ్డి, రీజినల్ చైర్‌పర్సన్ మురళీ మనోహర్ జోషి పాల్గొన్నారు. అదేవిధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్ రావు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు సుమారు 250 మంది విద్యార్థినీ విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు మధుమేహ వ్యాధిపై అవగాహన కలగడమే కాకుండా, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాల్సిన అవసరాన్ని తెలియజేశారు.

నిర్మాణ వ్యర్థాల నిర్వహణపై సీఎంసీ కమిషనర్ సమన్వయ సమావేశం.



క్రైమ్ మిర్రర్ సైబరాబాద్ : సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సిఎంసీ) పరిధిలో అభివృద్ధి పనుల ద్వారా ఉత్పత్తి అవుతున్న నిర్మాణ మరియు కూల్చివేత వ్యర్థాల (జడణ ఔుర్వ) సమర్థవంతమైన నిర్వహణపై సిఎంసీ కమిషనర్ అధ్యక్షతన సిఎంసీ ప్రధాన కార్యాలయంలో సమన్వయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అన్ని విభాగాల అధిపతులు, కాంట్రాక్టర్లు, రాయితీదారు సంస్థ ఎజణఔవీూా ప్రతినిధులు పాల్గొన్నారు. సీ అండ్ డీ వ్యర్థాలను నిబంధనల ప్రకారం క్రమబద్ధంగా సేకరించడం, రవాణా చేయడం, ప్రాసెసింగ్ చేయడం, శాస్త్రీయ పద్ధతిలో పారవేయడం వంటి అంశాలపై చర్చించారు. కాంట్రాక్టర్లు వ్యర్థాల సేకరణ, పారవేతలో ఎదుర్కొంటున్న సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కమిషనర్, సేకరణ సామర్థ్యాన్ని పెంచాలని, రవాణా వ్యవస్థను బలోపేతం చేయాలని, కాంట్రాక్టర్లు లేవనెత్తిన సమస్యలను పరిష్కరించి సేకరణ సజావుగా, సకాలంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎజణఔవీూా ప్రతినిధులను ఆదేశించారు. సేకరణ, రవాణా, శాస్త్రీయ పారవేత, పునర్వినియోగం వంటి అంశాల్లో మార్గదర్శకాలను ఖచ్చితంగా అమలు చేసేందుకు అన్ని విభాగాలు, కాంట్రాక్టర్లు, రాయితీదారు సంస్థ పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నిర్మాణ వ్యర్థాలను అక్రమంగా పారవేయడాన్ని నివారించడం, నగర పరిశుభ్రతను కాపాడటం, పర్యావరణ పరిరక్షణకు అవసరమైన చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.

ప్రశ్నించే గొంతుకపై దాడి... ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు

- మల్లన్న ఘటనపై నిష్పక్షపాత విచారణ జరపాలి : పూతల నవీన్ డిమాండ్
- ధ్వంసమైన వాహనం, వెలుగులోకి రావాల్సిన వాస్తవాలు
- యాత్రకు ఆటంకాలు కలిగిస్తున్నదెవరు?
- క్షతగాత్రులకు తక్షణ వైద్యసాయం అందించాలి
- బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి: ప్రజల తరఫున ప్రశ్నించే నాయకులపై దాడులకు పాల్పడటం ప్రజాస్వామ్య వ్యవస్థలో అందోళనకర పరిణామమని తెలంగాణ రాజ్యాధికార పార్టీ మహాదేవపూర్ మండల ఇన్‌చార్జి పూతల నవీన్ అన్నారు. తీన్మార్ మల్లన్న ప్రయాణిస్తున్న కారును లారీతో ఢీకొట్టిన ఘటనను ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రజా సమస్యలు, సామాజిక న్యాయం కోసం సాగుతున్న పోరాటాలకు ఇలాంటి ఘటనలు అడ్డుకాకూడదని స్పష్టం చేశారు. శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మల్లన్న కారును లారీతో ఢీకొట్టిన ఘటన సాధారణ ప్రమాదమా? లేక దీని వెనుక ఏదైనా కుట్ర దాగి ఉందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. ఈ ఘటనలో కారు పూర్తిగా ధ్వంసం కావడం, ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడినట్లు సమాచారం రావడం అందోళన కలిగిస్తోందన్నారు. ప్రమాదం జరిగిన సమయంలో మల్లన్న కారులో లేకపోవడంతో ప్రాణాపాయం తప్పిందని తెలిపారు. ఘటనకు సంబంధించిన ప్రతి అంశాన్ని పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించి వాస్తవాలను వెలికితీయాలని కోరారు.

యాత్రకు అడ్డంకులు సృష్టిస్తున్నదెవరు?

బీసీ రాజ్యాధికార యాత్ర ద్వారా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల హక్కులు, రాజకీయ ప్రాతినిధ్యం, విద్య, వైద్యం, ఉద్యోగ అవకాశాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్న నేపథ్యంలో ఈ ఘటన చోటుచేసుకోవడం పలు అనుమానాలకు తావిస్తోందని నవీన్ అన్నారు. యాత్రను అడ్డుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయా? అనే కోణంలోనూ దర్యాప్తు జరగాలని డిమాండ్ చేశారు.



ప్రజాస్వామ్యంలో ఉద్యమాలు చేయడం, తమ హక్కుల కోసం పోరాడటం ప్రతి ఒక్కరికీ రాజ్యాంగం కల్పించిన హక్కు అని గుర్తుచేశారు.

51 రోజుల పాదయాత్ర.. సామాజిక మార్పు లక్ష్యం!

తీన్మార్ మల్లన్న చేపట్టిన 51 రోజుల పాదయాత్ర కేవలం ఒక రాజకీయ కార్యక్రమం మాత్రమే కాదని, అణగారిన వర్గాల ఆకాంక్షలను వినిపించే వేదికగా మారుతోందని పూతల నవీన్ పేర్కొన్నారు. వేల కిలోమీటర్ల ప్రయాణంలో ప్రజలను నేరుగా కలుస్తూ వారి సమస్యలను తెలుసుకోవడం, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు సముచిత రాజకీయ వాటా కల్పించాలనే డిమాండ్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లడం అభినందనీయమన్నారు. సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, రాజ్యాధికారంలో భాగస్వామ్యం వంటి అంశాలపై సాగుతున్న ఈ ఉద్యమాన్ని భయపెట్టడం సాధ్యం కాదన్నారు.

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి..

ఈ ఘటనలో గాయపడిన వారికి ప్రభుత్వం తక్షణమే మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని నవీన్ కోరారు. పోలీసులు ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలని, ఘటన వెనుక ఉన్న వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని అన్నారు. దర్యాప్తులో బాధ్యులుగా తేలిన వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల హక్కుల కోసం ప్రశ్నించే గొంతుకలను అణచివేయడం సాధ్యం కాదని, ఎన్ని ఆటంకాలు ఎదురైనా సామాజిక న్యాయం కోసం సాగించే పోరాటం కొనసాగుతుందని పూతల నవీన్ స్పష్టం చేశారు.


ఓట్ల ప్రక్షాళనపై కాంగ్రెస్ దుష్ప్రచారానికి తెర దించేందుకు ఈ నెల 15న గొల్లపల్లిలో మేధావుల సమావేశం...!



జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్): దేశవ్యాప్తంగా జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రక్షాళన (ూ×=) పై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న వాస్తవ దూరమైన దుష్ప్రచారాన్ని తిప్పికొట్టి, ప్రజల్లో సరైన అవగాహన కల్పించేందుకు, ప్రజాస్వామ్య పరిరక్షణ అంశంపై ఆదివారం, నవంబర్ 15, 2026న గొల్లపల్లి మండలంలో మేధావుల సమావేశం నిర్వహించనున్నట్లు భారతీయ జనతా పార్టీ నాయకులు తెలిపారు. ఈ సమావేశానికి సన్నాహకంగా ఈరోజు గొల్లపల్లి మండలంలోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గ స్థాయి ముందస్తు సమావేశం నిర్వహించారు. కార్యక్రమ కన్వీనర్ కస్తూరి సత్యం ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ దళిత మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓరుగంటి చంద్రశేఖర్ మీడియాను ఉద్దేశించి మాట్లాడారు. ఓటర్ల జాబితాలో నకిలీ, మరణించిన, డూప్లికేట్ ఓట్లను తొలగించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ఈ ప్రక్షాళన లక్ష్యమని, ఇది స్వచ్ఛమైన ఎన్నికల వ్యవస్థకు పునాది అని చంద్రశేఖర్ పేర్కొన్నారు. అయితే దేశ వ్యతిరేక శక్తులతో కుమ్మక్కైన కాంగ్రెస్ పార్టీ ఈ ప్రక్రియపై ప్రజలను తప్పుదోవ పట్టించేలా దుష్ప్రచారం చేస్తోందని వారు ఆరోపించారు. ఎన్నికల సంఘం చేపట్టే ఈ రాజ్యాంగబద్ధ ప్రక్రియను అడ్డుకోవాలని చూడటం ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచడమేనని విమర్శించారు. ఈ నెల 15న జరిగే మేధావుల సమావేశంలో ఓట్ల ప్రక్షాళన ఆవశ్యకత, ప్రక్రియ, ప్రజాస్వామ్య పరిరక్షణలో పౌరుల బాధ్యత వంటి అంశాలపై చర్చ జరుగుతుందని, మేధావులు, విద్యావంతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరిపెల్లి సత్యం;, మండల ఇన్‌చార్జీలు గండ ప్రసాదరావు, మంచే రాజేష్, జీవన్ రావు, మండల అధ్యక్షులు చెవులమద్ది శేఖర్, పల్లె మోహన్ రెడ్డి, కుమ్మరి తిరుపతి, గాజు భాస్కర్, గోపతి జనార్ధన్, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి బైరం నారాయణ, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గంగుల కొమురెల్లి, జిల్లా దళితమోర్చ ప్రధాన కార్యదర్శి దుర్గం రమేష్, జిల్లా యువమోర్చా ప్రధాన కార్యదర్శి పూదరి పవన్,జిల్లా ర్ మోర్చా ప్రధాన కార్యదర్శి ఇంద్రనాయక్, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు ఎలేటి లింగారెడ్డి, జిల్లా దళిత మోర్చ ఉపాధ్యక్షులు సంగెం కళ్యాణ్, సీనియర్ నాయకులు ఉట్మూరి సత్యనారాయణ రెడ్డి,చింతకింది అనసూర్య, మామిడిపల్లి ప్రసాద్, పాదం మహేష్ పటేల్ రాజ్ కుమార్ , సంద్ర వెంకటగిరి తదితరులు పాల్గొన్నారు

మాది పేదల పక్షపాత ప్రభుత్వం

- అందుకే రాష్ట్రవ్యాప్తంగా 8 లక్షల ఇందిరమ్మ ఇళ్లిచ్చాం
- కొత్తగా చేయూత పింఛన్లు మంజూరు చేసిన లబ్ధిదారులకు ఈనెల 19 నుంచే ఆర్థిక తోడ్పాటు
- కేంద్రంలో రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే మా లక్ష్యం
- రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- కూసుమంచి మండలంలో 1,071 మందికి, ఖమ్మం రూరల్ మండలంలో 851 మందికి నూతన పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ



ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో: ప్రజా ప్రభుత్వం పేదల పక్షపాత ప్రభుత్వమని, నిరంతరం వారి సంక్షేమానికి పాటుపడుతుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రెడ్డి స్పష్టం చేశారు. చేయూత పథకంలో భాగంగా కూసుమంచిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో 1,071 మందికి, ఖమ్మం రూరల్ మండలంలోని ఎం.వెంకటాయపాలెం గ్రామంలోని హైస్కూల్ గ్రౌండ్ లో 851 మందికి నూతన పింఛన్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయా సభల్లో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. మొదటి విడతలో 4.5 లక్షల ఇళ్లు, రెండో విడతలో 2.5 లక్షల ఇళ్లు, హైదరాబాద్ లో లక్ష ఇళ్లను పేదలకు కేటాయించామని, ఫైనల్ బిల్లులను ఈ నెలలోనే మంజూరు చేస్తామని ప్రకటించారు. గత పాలకులు పేదల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని, ఎనిమిదేళ్లలో ఒక్క పింఛన్ కూడా ఇవ్వకుండా నిర్లక్ష్యం చేశారని అన్నారు. తమ ప్రజా ప్రభుత్వంలో చేయూత పింఛన్ల కోసం మంజూరు పత్రాలు అందజేస్తున్నామని, ఈనెల 19వ తేదీ నుంచే లబ్ధిదారులకు ఆర్థిక భరోసా అందిస్తుందని ప్రకటించారు. కూసుమంచి కేంద్రంలో వంద పడకల ఆసుపత్రితో పాటు కొట్లాది నిధులతో అనేక అభివృద్ధి పనులు చేపట్టామని వివరించారు. కేంద్ర ప్రభుత్వానికి ఎన్నికల కమిషనర్ తొత్తుగా మారి 7కోట్ల ఓట్లను తొలగించారని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసుకోవడమే తమ లక్ష్యమని వెల్లడించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ కూసుమంచి మండల అధ్యక్షులు బజ్జురి వెంకటరెడ్డి, ఖమ్మం రూరల్ మండలాధ్యక్షులు తోట వీరభద్రం, పలువురు అధికారులు, సర్పంచ్ లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల జిల్లాలో రూ.9.50 లక్షల విలువైన గంజాయి దహనం - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

గంజాయి అక్రమ రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు తప్పవు



జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్): జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదైన 47 కేసులకు సంబంధించి నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న సుమారు 19 కిలోల గంజాయిని జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో ఇన్సినరేషన్ (దహనం) ప్రక్రియ ద్వారా దహనం చేసిన గంజాయి విలువ సుమారు రూ.9.50 లక్షలు ఉంటుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ఎన్డీపీఎస్ (చీఐూ) చట్టంలోని నిబంధనల ప్రకారం, పర్యావరణ కాలుష్య నియంత్రణ మార్గదర్శకాలను పాటిస్తూ ఈ గంజాయిని దహనం చేసినట్లు ఎస్పీ వెల్లడించారు.జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్‌గా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్ వ్యవహరించగా, కమిటీ సభ్యులుగా అదనపు ఎస్పీ చేతన్ నితిన్, ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్, వేణు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. కొందరు అక్రమ సంపాదనే లక్ష్యంగా గంజాయి సాగు, విక్రయాలు, రవాణాకు పాల్పడుతూ పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లోని యువతను మత్తు పదార్థాలకు బానిసలుగా మారుస్తున్నారని అన్నారు. యువత భవిష్యత్తును నాశనం చేసే ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా పోలీసు శాఖ విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తూ, గంజాయి అక్రమ రవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసిందని తెలిపారు.ఎవరైనా గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలను అక్రమంగా రవాణా చేసినా, విక్రయించినా, నిబంధనలకు విరుద్ధంగా కలిగి ఉన్నా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మత్తు పదార్థాల నిర్మూలనకు పోలీసు శాఖకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చేతన్ నితిన్, డీఎస్పీలు పురుషోత్తం రెడ్డి, రాములు, రవికుమార్, పోలీస్ ఇన్‌స్పెక్టర్లు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

క్యాన్సర్ బాధిత బాలుడికి జర్నలిస్టుల ఆపన్నహస్తం

తోటి జర్నలిస్టు కుటుంబానికి అండగా పెబ్బేరు ప్రెస్ క్లబ్ సభ్యులు

రూ.21 వేల ఆర్థిక సాయం అందజేత.



వనపర్తి, నవంబర్ 13: క్రైమ్ మిర్రర్: ఆపదలో ఉన్న తోటి జర్నలిస్టు కుటుంబానికి అండగా నిలిచి పెబ్బేరు మండల జర్నలిస్టులు మానవత్వాన్ని చాటుకున్నారు. వనపర్తి జిల్లా పెబ్బేరు మండలానికి చెందిన విలేకరి ఎద్దుల రాములు కుమారుడు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకున్న జర్నలిస్టు మిత్రులు వెంటనే స్పందించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గొడుగు బాలవర్ధన్. ప్రధాన కార్యదర్శి సూర్యవంశం పరుశరాముడు పిలుపు మేరకు ప్రెస్ క్లబ్ సభ్యులు, జర్నలిస్టు మిత్రులు తమ వంతు సహాయంగా రూ.21 వేల నగదును సేకరించి ఎద్దుల రాములు ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు అందజేశారు. కష్టకాలంలో తోటి జర్నలిస్టు కుటుంబానికి అండగా నిలవాలనే మంచి ఉద్దేశంతో జర్నలిస్టులంతా ఏకమై ఆర్థిక సహాయం అందించడం పలువురి ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా జర్నలిస్టుల ఔదార్యాన్ని పలువురు అభినందించారు. ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన మానవత్వమని పెబ్బేరు జర్నలిస్టులు చాటిచెప్పారు.

నిరుపేదల సొంతింటి కల నెరవేర్చుతున్న ఇందిరమ్మ ఇల్లు

ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి సహకారంతో లబ్ధిదారుల ఇళ్లకు పట్టాలు

పేద కుటుంబాల్లో ఆనందం



వనపర్తి, నవంబర్ 13: క్రైమ్ మిర్రర్: గుడిసెల్లో జీవనం సాగిస్తున్న నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం అండగా నిలుస్తోంది. పెబ్బేరు మండలం తిప్పాయిపల్లి గ్రామానికి చెందిన నలుగురు నిరుపేద మహిళలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కావడంతో ఆయా కుటుంబాల్లో ఆనందం వెల్లివిరిసింది. గ్రామానికి చెందిన సంధ్య సుశీల, సంధ్య గోవిందమ్మ, చిన్నాకిష్టమ్మ, మాల శ్యామలమ్మలకు గౌరవ ఎమ్మెల్యే మేఘారెడ్డి సహకారంతో ఇందిరమ్మ కమిటీ సభ్యులు టి వీరస్వామి నాయుడు ఆధ్వర్యంలో ఇళ్ల మంజూరు పట్టాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా గురువారం లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుడుతూ ఇళ్లకు ముగ్గులు పోశారు. ఏళ్లుగా గుడిసెల్లో నివసిస్తున్న తమకు సొంతింటి భాగ్యం కల్పించడంపై లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే మేఘారెడ్డికి, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాముడు, పంచాయతీ కార్యదర్శి రాఘవేంద్ర, కాంట్రాక్టర్ రామకృష్ణ, సీనియర్ నాయకులు కుమ్మరి రాముడు, నరసింహారెడ్డి, శ్రీనివాసులు, ఎస్. రాముడు, చెన్నయ్య, బాలకృష్ణ, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు,

అత్యవసర సమయాల్లో ప్రజలకు అండగా 108 102 సేవలను సద్వినియోగం చేసుకోవాలి

ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ రవి



వనపర్తి నవంబర్ 13 క్రైమ్ మిర్రర్: పెబ్బేరు మండల కేంద్రంలోని 108, 102 అంబులెన్స్ సేవలను ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ కే. రవి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అంబులెన్స్‌లలో ఉన్న మందులు,ఆక్సిజన్,వైద్య పరికరాల పనితీరుతో పాటు నిర్వహిస్తున్న రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మండల ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రికి వెళ్లాల్సి వచ్చినప్పుడు 108 అంబులెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అదేవిధంగా గర్భిణీ స్త్రీలను ప్రసవ పరీక్షల నిమిత్తం ఆసుపత్రికి తీసుకెళ్లడానికి, పరీక్షలు పూర్తయిన అనంతరం తిరిగి ఇంటి వద్దకు చేర్చడానికి అమ్మ ఒడి 102 అంబులెన్స్ సేవలను వినియోగించుకోవాలని కోరారు.అనంతరం పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నాదియా సాదర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి, 108, 102 అంబులెన్స్ సేవలపై ప్రజలకు అవగాహన కల్పించి ప్రతి ఒక్కరూ వాటిని వినియోగించుకునేలా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ దుర్గాప్రసాద్, టెక్నీషియన్ మాసూమ్ బాబా, పైలట్ మొయినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు